Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
14-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 62

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ,స్పీకర్ ఓం బిర్లా**

**చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక**

**న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

2లో



## ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం

సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ

పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే

మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన

2లో




## బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపులు

పెంచిన మొత్తం అందచేసేలా ప్రణాళికలు



## కో అంటే కోట్లు

తొలిరోజే రూ.300 కోట్ల పందేలు

గోదావరి సహా పలు జిల్లాల్లో కోడి పందేల జోరు

పందెం రాయుళ్ల హుషారు

కొందరికి బుల్లెట్ల కానుక

లక్షల సంఖ్యలో తరలివచ్చిన జనం

ఎటు చూసినా సంక్రాంతి 'సంస్కృతి'

పులివెందులకూ పాకిన పందేలు



2లో




## స్వగ్రామంలో బాబు బిజీ

ఓవైపు సంక్రాంతి సంబరాలు..

మరోవైపు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నారావారిపల్లెలో మహిళలు, పిల్లలకు వివిధ పోటీలు

ప్రధానాకర్షణగా దేవాన్ష్.. పిల్లలతో కలిసి సందడి

ఎడ్లబండిపై ఊరంతా తిరిగిన సీఎం మనవడు

తరలివచ్చిన నందమూరి రామకృష్ణ,బాలయ్య భార్య, చిన్న కుమార్తె, అల్లుడు

2లో

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై దాడి చేశారనే ఆరోపణలతో అదుపులోకి..

హైదరాబాద్‌లో ఓ టీవీ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చి బయటికి వస్తుండగా అరెస్టు

కరీంనగర్‌కు తరలించిన పోలీసులు..

ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ శ్రేణులు



# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ చీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాథ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు



వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు.

# త్రివేణి సంగమం భక్తజన సంద్రం

(మొదటి పేజీ తరువాయి)



న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా ప్రారంభమైంది. త్రివేణి సంగమంలో (గంగ, యమున, సరస్వతి) పుష్య పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున భక్తులు తొలి స్నానాలు ఆచరించడంతో 45 రోజులు సాగే ఈ మహాపర్వానికి తెర లేచింది. వాయిద్యాల చప్పుళ్లు, భజనలతో సంగమ తీరం అలౌకిక ఆధ్మాత్మిక శోభను సంతరించుకుంది. జై గంగామయి, జై శ్రీరామ్, హరహర మహాదేవ... అంటూ స్నానఘట్టాలు హోరెత్తుతున్నాయి. తొలిరోజు 1.5 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్టు అంచనా. ఈ మహా కుంభమేళాకు దాదాపు 40 కోట్లమంది భక్తులు తరలివస్తారని అంచనా. అంటే.. రష్యా, అమెరికా వంటి అగ్రదేశాల జనాభా కంటే కూడా అధికంగానే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు.నాలుగు వేల హెక్టార్లలో 'మహా కుంభమేళ' నగరాన్నే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇది ప్రపంచంలోనే అతి విస్తారమైన తాత్కాలిక నగరం. ఇక్కడ ఏ సమయంలోనైనా యాభై లక్షలమంది నుంచి కోటిమంది ఉండవచ్చు. ఈ నిర్మాణాల కోసం, ఇతరత్రా సౌకర్యాల కల్పన కోసం ఆ రాష్ట ప్రభుత్వం రూ.7వేల కోట్లు ఖర్చుచేసింది. భక్తులపై ఇంత వ్యయం చేస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి...వారివల్ల కనిష్ఠంగా రూ. రెండు లక్షల కోట్ల మేర ఆర్థిక వృద్ధి సమకూరనున్నదని అంచనా. 40 కోట్లమంది భక్తులు సగటున ఐదు వేలు చొప్పున ఖర్చుచేస్తే సమకూరే ఆర్థిక ప్రయోజనం ఇదీ. అదనంగా ఆహార పదార్థాలు, పానీయాల విక్రయాలద్వారా మరో రూ.20 వేల కోట్ల ఆదాయం ఖజానాకు చేరుతుందని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేసింది. యూపీ కనీసమాత్ర, వాస్తవ జీడీపీలో ఒక శాతం పెరుగుదలకు ఈ వృద్ధి దోహదపడుతుంది. దీనిపై యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. 2019లో జరిపిన అర్ధ కుంభమేళాలో 24 కోట్లమంది భక్తులు పాల్గొనగా, రాష్ట్ర ఖజానాకు రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరిందని తెలిపారు. ఇలా చూస్తే.. ఈసారి రూ. రెండు లక్షల కోట్లు తేలిగ్గా సమకూరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# స్వగ్రామంలో బాబు బిజీ

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో బిజీబిజీగా గడిపారు. ఓవైపు కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటూనే.. మరో వైపు సొంతూరి అభివృద్ధికి పలు శంకుస్థాపనలు చేశారు. పండుగ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ దంపతులు గ్రామంలో మహిళలకు, పిల్లలకు ఏర్పాటు చేసిన పలు రకాల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. గతేడాది సోదరుడు రామ్మూర్తినాయుడి మృతితో ఈ పర్యాయం సంక్రాంతికి చంద్రబాబు కుటుంబం స్వగ్రామానికి వస్తుందో రాదోనని అందరూ అనుకున్నారు. అయితే పండుగ జరుపుకొన్నా జరుపుకోకపోయినా ఆనవాయితీ ప్రకారం వచ్చారు. చంద్రబాబు, లోకేశ్ దంపతులతో పాటు ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, వారి చిన్న కుమార్తె తేజస్విని, అల్లుడు ఎంపీ భరత్‌లతో పాటు సన్నిహిత బంధువులు వచ్చారు.



**పోటీలు.. విజేతలకు బహుమతులు**

నారావారిపల్లెలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో సోమవారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించగా పరిసర గ్రామాలకు చెందిన మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలను చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, ఆమె తల్లి వసుంధర తదితరులు పరిశీలించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున నగదు బహుమతి అందించారు. అనంతరం పిల్లలకు బెలూన్ బ్లాస్టింగ్, గన్నీ బ్యాగ్ రేస్, మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్, పొటాటో గ్యాదరింగ్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మంత్రి లోకేశ్ కొంతసేపు యాంకర్‌గా వ్యవహరించి పిల్లలను ఉత్సాహపరిచారు. ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలకు బహుమతులుఅందజేశారు. సంబరాల్లో చంద్రబాబు మనవడు దేవాన్ష్ ప్రధానాకర్షణగా మారారు. నారావారిపల్లెతోపాటు పరిసరగ్రామాలకు చెంది న పిల్లలతో కలసి కిందనే కూర్చుని చిట్‌చాట్ చేశారు. వారి పేర్లు, అభిరుచులు తెలుసుకున్నారు. అలాగే తన ఇష్టాలు కూడా వారితో చెప్పారు. పిల్లలతో కొంతసేపు ఫుట్‌బాల్ ఆడారు. అందరికీ షేక్ హ్యాండ్ ఇచ్చి మాట్లాడారు. పిల్లల ఆటల పోటీల్లో తానుకూడా పాల్గొన్నారు. బెలూన్ బ్లాస్టింగ్, గన్నీ బ్యాగ్ రేస్ పోటీల్లో పాల్గొన్న దేవాన్ష్ గన్నీ బ్యాగ్ రేసులో కన్సొలేషన్ బహుమతి గెలుచుకున్నారు. దేవాన్ష్ సాయంత్రం బంధువుల పిల్లలతోకలసి అలంకరించిన ఎద్దులబండిపై గ్రామంలో అటూ ఇటూ తిరుగుతూ అందరినీ ఆకట్టుకున్నారు.ఇంకోవైపు.. స్వగ్రామం అభివృద్ధిపై చంద్రబాబు దృష్టి సారించారు. అందులో భాగంగా రేవాండ్స్ కంపెనీ ద్వారా నారావారిపల్లె రైతులు బలరాం నాయుడు, జ్యోతిలకు డ్రిప్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఊరి పరిసరాల్లోని మూడు సచివాలయాల పరిధిలో అర్హులైన రైతులను ఏపీ సూక్ష్మ సాగునీటి పథకం (ఏపీఎంఐపీ) పరిధిలోకి చేర్చాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. అలాగే రూ.4.27 కోట్లతో 33 కేవీ ఇన్‌డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలతో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఓ టీవీ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చి బయటికి వస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తరలించారు. ఈ క్రమంలో తీవ్ర హైడ్రామా చోటు చేసుకుంది. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్‌తో పాడి కౌశిక్‌రెడ్డి వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరుల సమక్షంలోనే సంజయ్‌ను నువ్వు ఏ పార్టీలో ఉన్నావంటూ కౌశిక్‌రెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడివి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యే సంజయ్‌పై దాడి చేశారంటూ ఆయన పీఏ, సమావేశంలో గందరగోళం సృష్టించారంటూ స్థానిక ఆర్డీవో కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీనితో పోలీసులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై వివిధ సెక్షన్ల కింద మూడు కేసులు నమోదు చేశారు. ఆయనను అరెస్టు చేసేందుకు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడి జూబ్లీహిల్స్ రోడ్ నం 36 ప్రాంతంలో ఓ టీవీ చానెల్‌లో ఇంటర్వ్యూ ఇచ్చి బయటికి వస్తున్న సమయంలో అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తరలించారు. చాలా సేపు ఆయన ఎక్కడున్నదీ బయటికి చెప్పలేదు. అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని త్రీటౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**బీఆర్ఎస్ నేతల ఆందోళన.. హైడ్రామా..**

కౌశిక్‌రెడ్డి అరెస్టు నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనలకు దిగవచ్చనే అంచనాతో పోలీసులు ముందస్తుగానే భారీ భద్రత ఏర్పాటు చేశారు. మరోవైపు కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్దకు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నేతలు ఏనుగు రవీందర్‌రెడ్డి, దావ వసంత, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చేరుకున్నారు. కౌశిక్‌రెడ్డి అరెస్టును ఖండిస్తూ నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆందోళన చేస్తున్నవారిని అరెస్టు చేసి కొత్తపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

# కో అంటే కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు వారి అతి పెద్ద మూడు రోజుల పండుగ సంక్రాంతిలో తొలిరోజైన సోమవారం భోగి.. కోడి పందేలు, గుండాట, పేకాట, మందు, విందు, చిందులతో వైభోగంగా సాగిపోయింది. ఉమ్మడి గోదావరి జిల్లాలతోపాటు ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల్లోనూ కోడి పందేలు జోరుగా సాగాయి. మూడు రోజుల పండుగలో తొలిరోజే సుమారు రూ.300 కోట్ల మేరకు పందెం రాయుళ్లు పందేలొడ్డడం గమనార్హం. గోదావరి జిల్లాల్లో వేసిన భారీ బరులను వీక్షించేందుకు లక్షల సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. పలు బరుల్లో పలువురు ప్రజాప్రతినిధులు సైతం సందడి చేశారు. కోడి పందేలను వీక్షించిన వారు కొందరైతే.. నేరుగా కోళ్లతో పందేలకు దిగిన వారు మరికొందరు! వెరసి భోగి వైభోగంగా జరిగిపోయింది!!

**పశ్చిమలో 100 కోట్లు!**

పశ్చిమగోదావరి జిల్లాలో రూ.కోట్లు చేతులు మారాయి. భీమవరం, ఉండి మండలాల్లో ఒక్కొక్క కోడి పందెం రూ.5 లక్షల వరకు వెళ్లింది. జిల్లా వ్యాప్తంగా భోగి పండుగ రోజే పందెం రాయుళ్లు రూ.100 కోట్ల వరకు పందేలు కాసినట్టు అంచనా. పెదఅమిరం, సీసలి, అయిభీమవరం, తాడేరు, కలగంపూడి, గొల్లవానితిప్ప, తాడేపల్లిగూడెంలో పెద్ద బరులను నిర్వహించారు. కలగంపూడిలో పోటీ పోటీగా బరులు ఏర్పాటు చేశారు. తాడేపల్లిగూడెంలో ముసుగు పందెం రూ.25 లక్షల వరకు పలికింది. ముసుగు పందెం అంటే ముందుగా కోళ్లను చూపించరు. పందెం ఖరారైన తర్వాత కోళ్లను బరిలోకి దింపుతారు. ఇక గుండాట, కోతముక్క ఆటలు జోరుగా సాగాయి. హాస్య నటుడు కృష్ణ భగవాన్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఊరూరా బరులు వెలిశాయి. పెద అమిరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులు సంప్రదాయ 'డింకీ పందేల'ను స్వయంగా ప్రారంభించారు.

**ఉమ్మడి తూర్పులో**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పందేల జాతర ఘనంగా జరిగింది. తొలిరోజు కోడిపందాలు, గుండాట, కోతాటతో కలిపి రూ.175 కోట్లకుపైగా వ్యాపారం సాగినట్టు సమాచారం. బరులు ఏర్పాటు చేసిన చోట టెంట్లు వేశారు. విందు, వినోదాల మధ్య వీక్షకులు కేరింతలు కొట్టారు. బరుల్లో పందెం కోళ్ల కాళ్ల దువ్వాయి. భారీ టెంట్లు, షామియానాలు, మైక్‌లు, ఎల్ఈడీ స్క్రీన్లు, రన్నింగ్ కామెంటరీలు, పసందైన భోజనాలు పందెం రాయుళ్లను ఆకట్టుకున్నాయి. కోనసీమ జిల్లాలో 430 బరుల్లో పందేలు సాగాయి. కోడి పందేలు ఐ.పోలవరం మండలం మురమళ్లలో ఏకంగా రూ.5 కోట్లు దాటినట్టు తెలిసింది. కాకినాడ జిల్లాలో 410, తూర్పుగోదావరి జిల్లాలో 300 బరులు ఏర్పాటు చేశారు. రంపచోడవరం ఏజెన్సీలో సైతం పెద్దసంఖ్యలో కోడి పందాలు, గుండాటలు జరిగాయి. బరుల వద్దే మద్యం అమ్మకాల జోరు కొనసాగింది.

రాష్ట్రంలో కోడి పందేలు, రూ.లక్షల్లో పేకాట నిర్వహిస్తున్న విషయంపై పోలీసులకు సమాచారం అందినా మౌనం పాటించారు. దీనిని బట్టి వారిపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న విషయం స్పష్టమైందని పలువురు వ్యాఖ్యానించారు.

# బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపులు

న్యూఢిల్లీ: ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బ్జడెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం రైతులకు పూర్తి ప్రయోజనం లభిస్తుంది. కెవైసి పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు.

# కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

# పండుగ పూట నీటి కష్టాలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నుంచి 24 గంటల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఓ ప్రకటనను విడుదల చేసింది. హైదరాబాద్‌కు తాగు నీటిని సరఫరా చేసే మంజీరా ప్రాజెక్ట్ ఫేజ్ -2లో మరమత్తుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు అధికారులు తెలిపారు. కలబ్‌గూర్ నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయామీటర్ పంపింగ్ మెయిల్‌లో పలు చోట్ల భారీగా లీకేజ్‌లు ఏర్పడిందని.. దీనివల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని జలమండలి అధికారులు వెల్లడించారు. లీకేజ్ మరమత్తులు చేపట్టామని.. దీంతో తాత్కాలికంగా నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు. దాదాపు 24 గంటల పాటు.. అంటే ఈరోజు ఉదయం 6 గంటల నుంచి రేపు ఉదయం (జనవరి 14) 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించారు. నీటి సరఫరాలో అంతరాయం నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు సూచనలు చేశారు.

# తెలంగాణ పసుపు బోర్డు ఏర్పాటు

## చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియామకం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా శుభవార్త అందించింది. నిజామాబాద్ కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, పల్లె గంగారెడ్డిని పసుపు బోర్డు ఛైర్మన్‌గా నియమించినట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంపి బండి సంజయ్ ప్రయత్నం ఫలించి బోర్డు ఏర్పాటు జరిగింది. గతంలో స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేయగా, ప్రత్యేకించి పసుపుబోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వచ్చింది. ఈ నిర్ణయంతో తెలంగాణలో పసుపు రైతుల క్రయ, విక్రయాలు, ప్రాసెసింగ్‌కు మరింత ప్రోత్సాహం లభించనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమం తెలంగాణకు మరో ప్రాముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల, వ్యవసాయ శాఖల అధికారులు, పశ్చిమ రాష్ట్రాల ఇతర వ్యవసాయ సంబంధిత నాయకులు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిసింది. ప్రారంభోత్సవం సందర్భంగా పసుపు రైతులకు సంబంధించి వ్యూహాలు, నూతన ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, సహాయ కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉంది. రైతులకు పసుపు విక్రయాలు, మార్కెట్‌కు ఉన్న అవరోధాలు, రుణాల వంటి అంశాలపై పలు ముఖ్యమైన చర్చలు జరగనున్నాయి. పసుపు రైతుల సమస్యలు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కేంద్రం ఈ బోర్డు స్థాపించనుంది. తెలంగాణ రాష్ట్రంలో పసుపు సాగులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిజామాబాద్, కొమురంభీం ఇతర జిల్లాలలోని రైతులకు ఈ బోర్డు ద్వారా మరింత సాయం అందనుంది. కేంద్ర ప్రభుత్వం పసుపు పంటను ఒక ప్రత్యేకమైన పరిశ్రమగా భావించి, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ బోర్డు ఏర్పాటును ప్రకటించింది. మరోవైపు ప్లలె గంగారెడ్డి రైతు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి. ఆయన వ్యవసాయ రంగం మీద అవగాహన, పసుపు రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో అనుభవం ఉన్న వ్యక్తి కావడంతో ఆయన నియామకాన్ని కేంద్రము సమర్థించింది. ఆయన మార్కెట్ ప్రవర్తన, గుణాత్మక అభివృద్ధిపై అనేక మార్గదర్శకాలపై అభిప్రాయం వెల్లడించారు. పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతులకు అనేక కొత్త అవకాశాలు రానున్నాయి. రైతులు పసుపు పంటను మరింత మంచి ధరలలో విక్రయించేందుకు మరింత సహాయాన్ని అందుకుంటారు. దీంతోపాటు పసుపు ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం, నూతన టెక్నాలజీలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచడం వంటి అంశాలపై రైతులకు మరింత అవగాహన పెరుగుతుంది. ఈ కొత్త బోర్డు ఏర్పాటుతో రైతులకు మంచి అవకాశం దక్కనుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అనేక మంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

## ఎమ్మెల్యే సంజయ్‌పై దాడిపై కేసు నమోదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపోయారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై ఇంకో కేసును్ ÷ల్ చేశారు. ఈమేరకు వేర్వేరుగా మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు.

# సందడిగా కైట్ ఫెస్టివల్

## చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు.. ఆ తరువాత పతంగులు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా.. మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల కైట్స్ ఫెస్టివల్స్‌ను నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని పతంగులు ఎగురవేస్తారు. ఒకరితో ఒకరు పోటీ పడి మరీ గాలిపటాలను ఎగురవేస్తారు. వివిధ రకాల పతంగులు ప్రస్తుతం మార్కెట్లలో లభిస్తున్నాయి. ఇక చిన్న పిల్లల జోష్ మామూలుగా ఉండదు. ఇంట్లోని తమ తండ్రి, అన్నలతో కలిసి పిల్లలు కైట్స్‌ను ఎగురవేస్తూ ఆనందిస్తుండగా.. యువత తమ స్నేహితులతో కలిసి పతంగులు ఎగురవేస్తారు. అలాగే కైట్స్ ఫెస్టివల్‌ను డీజే మోతతో హోరెత్తిస్తుంటారు. మరోవైపు హైదరాబాద్‌లో పతంగుల సందడి మొదలైంది. సిటీలోని పలు ప్రాంతాల్లో కైట్స్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. డీజే హోరు మధ్య భవనాలపై పతంగులు ఎగురుస్తున్నారు యువత. పోటాపోటీగా పతంగులు ఎగరేస్తూ యువత సందడి చేస్తోంది. బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నారులతో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి పతంగులు ఎగిరవేశారు. మరోవైపు హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు 7వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ జరుగనుంది. అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

## పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది

## మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి




**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

## రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల ఖర్చు

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు.. ఆత్మీయ భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు.. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముడు చోట్ల ఫ్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.




# అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్లు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## ఎడిటోరియల్



# ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్ధం!

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది.

సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి.

# మకర సంక్రాంతి సూర్యుడు మకర రాశి లో ప్రవేశించేటప్పుడు చేసుకునే పండుగ

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష, వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాతసింహ, కన్య, తుల, వృశ్చిక, ధనూరాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు,ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు,బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు

**శీతాకాలం అయనాంతం**

"సంక్రాంతి" లేదా "సంక్రమణం" అంటే చేరుట అని అర్థం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో "సంక్రాంతి"ని ఇలా నిర్వచించారు - తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః - మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి %ళి1రి%- సూర్యుని చలనంలో (రథయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని "సంక్రాంతి పండుగ"గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది.

**దానాదులు:**

ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గ వాసం కలుగునని విశ్వసిస్తారు.

భోగి: సంక్రాంతి, కనుమ, పండుగ ప్రత్యేకతలు

**కొన్ని విశేషాలు**

ఇంటి వాకిట్లో నేలపై ముగ్గుపిండితో వేసే అలంకరణ విశేషం

భోగి దక్షిణ భారత పండుగ సంక్రాంతిలో మొదటి రోజు సంక్రాంతిదక్షిణ భారత పండుగ సంక్రాంతిలో మొదటి రోజు



భోగి మంటలు
రకం
సాంప్రదాయ
ప్రాముఖ్యత
శీతాకాల పండుగ
జరుపుకొనే రోజు
జనవరి 14
ఉత్సవాలు
భోగి మంటలు

సంబంధిత పండుగ సంక్రాంతి భోగి పండుగ రోజు తెల్లవారుజామున వేస్తున్న భోగిమంటలు భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. భోగి పండుగ సాధారణంగా జనవరి 13 లేదా జనవరి 14 తేదిలలో వస్తుంది. %ళి1రిళి2రి% దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై



బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చింది. %ళి3రిళి4రిళి5రి

**విశేషాలు**



భోగి మంటలు
కొత్త బట్టలు
ముగ్గులుజి
భోగి పళ్ళు
భోగి పులక
కోడి పందాలు

గాలిపటాలుమూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు, వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని



ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో మాత్రం ఈ పండుగలోని రెండవ రోజయిన మకర్‌సంక్రాంతి లేదా లోరీని మాత్రమే జరుపుకుంటారు.

కనుమ రోజున మాంసాహారం తినడం ఆంధ్ర దేశాన ఆనవాయితీగా వస్తోంది. మాంసాహారులు కాని వారు, గారెలతో మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి కనుక దానిని శాకాహార మాంసంగా పరిగణించి కాబోలు సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం కూడా సాంప్రదాయం.

**పండుగ ప్రత్యేకతలు**

నువ్వులు, బెల్లం ప్రధానంగా చేసిన నువ్వుల బర్ఫీ

ముగ్గులు రాళ్ళూ రప్పలూ లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల, మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టబడు చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం. చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పుడికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం. ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్య గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతం. ఇంకొక దృక్పథంలో గీతలు స్థితశక్తికి చుక్కలు గతిశక్తి సంకేతాలని, ముగ్గులు శ్రీ చక్ర సమర్పనా ప్రతీకలని శక్తి తత్త్వవేత్తలు అంటారు%ళి2రి%. ఇక వివిధ ఆకారాలతో వేయు ముగ్గులు విల్లు ఆకారం పునర్వసు నక్షత్రానికీ, పుష్పం పుష్యమీ నక్షత్రానికీ పాము ఆకారము ఆశ్లేష కూ, మేక, ఎద్దు, పీత, సింహం, ఇలాంటివి మేష, వృషభ, మిధున, కర్కాటక రాసులకూ, తొమ్మిది గడుల ముగ్గు నవగ్రహాలుకూ సంకేతాలుగా రథం ముగ్గు చెప్పవచ్చు

దక్షిణామూర్తి జ్యోతిష్యాలయం
బ్రహ్మశ్రీ కొండోజు సాల్వాచార్యులు
జ్యోతిష్య వాస్తు పురోహిత పంచాంగ సిద్ధాంతి 9666075431

# నదీస్నానం ఎంతో మంచిది

## సంక్రాంతికి సూర్య నమస్కారం తప్పనిసరి

విజయవాడ,జనవరి13(ఆర్‌ఎన్‌ఎ): సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్వా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శుభముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం 09.03 నుంచి 10.48 వరకు ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు.సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం.

# మకర సంక్రాంతితో ఉత్తరాయణం ప్రారంభం

## పుణ్యాకార్యాలకు ఆరోజు మంచిదని నమ్మకం

హిందువుల పండుగలలో ముఖ్యమైనది..తెలుగువారికి అతి పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈ రోజు సూర్యుడు తన దిశను దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు మార్చుకుంటాడు. ఉత్తరాయణం మొదలయ్యే ఈ సమయం దేవతలకు రాత్రి పూర్తై సూర్యోదయం అయ్యే సమయం. దేవతలు నిద్రలేచే ఈ సమయాన్నే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. ఇంత విశేషమైన రోజు చేసే స్నానం, దానం అనంత ఫలితాన్ని అందిస్తాయి. ఈయేడు మకర సంక్రాంతి జనవరి 14 మంగళవారం వచ్చింది. ఈ రోజు స్నానం, దానం చేసేందుకు పుణ్యకాలంగా భావిస్తారు. జనవరి 14 మంగళవారం మకర సంక్రాంతి - ఉత్తరాయణం ప్రారంభం కానుంది. పాడ్యమి తిథి - మంగళవారం రాత్రి 3.28 నిముషాలవరకూ ఉంది..అంటే తెల్లవారితే బుధవారం శ్రీరామచంద్రుడి నక్షత్రం అయిన పునర్వసు ఉదయం 10.52 వరకు ఉంది. మృత ఘడియలు ఉదయం 8.28 నుంచి 10.03 వరకు ఉన్నాయి తిరిగి రాత్రి తెల్లవారుజామున 4.43 నుంచి 6.20వరకు ఉంటాయి. దుర్ముహూర్తం ఉదయం 8.51 నుంచి 9.35 వరకు తిరిగి రాత్రి 10.49 నుంచి 11.41 వరకు ఉంటుంది. సూర్యోదయం ఉదయం 6.38 ,సూర్యాస్తమయం సాయంత్రం 5.40 సూర్యోదయానికి ముందే స్నానమాచరించి..సూర్యభగవానుడికి అర్ఘ్యం విడిచిపెడతారు. వర్జ్యం, దుర్ముహూర్తం లేని సమయంలో పెద్దలకు తర్పణాలిస్తారు. పెద్దలను పూజిస్తారు. మకర సంక్రాంతి రోజు పెద్దలను పూజించాల్సిన పుణ్యకాలం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఉంటుందని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మకర సంక్రాంతిని విశేషంగా జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో , విభిన్న సంప్రదాయాలను అనుసరించి పండుగ చేసుకుంటారు. ఈ రోజు పిండివంటలు ఇరుగు పొరుగు పంచుకుంటారు. శక్తికొలది దానాలు చేస్తారు. చలికాలం కావడంతో దుప్పట్లు, దుస్తులు దానం చేస్తారు. వీటితో పాటూ పిండి వంటలు, నువ్వులు, లడ్డూలు పంచిపెడతారు. ఏడాది మకర సంక్రాంతికి ఓ రోజు ముందు భోగి నుంచి కుంభమేళా ప్రారంభమవుతోంది. సంక్రాంతి పర్వదినం, కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానమాచరించేందుకు భక్తులు పోటీపడతారు. సాధారణంగా సంక్రాంతి రోజు నదీస్నానం ఉత్తమం.. అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళా జరిగే ప్రదేశాల్లో నదీస్నానం ఆచరించడం మరింత పుణ్యఫలం అని పండితులు చెబుతున్నారు.

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 14-1-2025


# శంకర్ పల్లి లో ఘనంగా కైట్ ఫెస్టివల్



## కైట్ ఫెస్టివల్ ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్ లో మున్సిపల్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మాజీ జెడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, శంకరపల్లి మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్, శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, నాయకులు జూలకంటి గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, పాపి రెడ్డి గారి రఘునందన్ రెడ్డి, పోతిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, మిరియాల రామకృష్ణ,కావలి రవీందర్, ఉప్పరి మౌనేష్ సాగర్, మోముల కృష్ణ,దుర్గాప్రసాద్ గౌడ్ తోపాటు స్థానిక యువకులు పాల్గొన్నారు.

# మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పసునూరి బిక్షపతి చారి నియామకం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా పసునూరి బిక్షపతి చారి, జిల్లెలగూడ అధ్యక్షులుగా తులసి ముఖేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ముత్తంగి కరుణానిధి, కోదూరు సోమేశ్వర్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ కార్పొరేషన్ అధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ రాబోయే రోజుల్లో మీర్పేట్ లో అధికారం దిశగా పార్టీని తీసుకెళ్తానని తెలుపుతూ నా నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, చేవెళ్లే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నా రాజకీయ గురువు తల్లోజు ఆచారి, రంగారెడ్డి జిల్లా రథసారధి బొక్క నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్, మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు పాపయ్య గౌడ్, మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కార్పొరేటర్లకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ నా మీద నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు సీనియర్ నాయకుల అందర్నీ ఆశీస్సులతో వారి సలహాలతో ముందుకెళుతూ భారతీయ జనతా పార్టీని రాబోయే రోజులలో మీర్పేట్ లో అధికార దిశగా తీసుకువెళ్తానని తెలిపారు.





# పర్వేద గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సంక్రాంతి సందర్భంగా పర్వేద గ్రామ ప్రజలకు పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి మీకు సుఖసంతోషాలను, భోగభాగ్యాలను కనుమ కమనీయమైన అనుభూతులను అందించాలని, స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సుభాన్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు అన్నదానం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నాదర్గుల్ లోని మాతృదేవోభవ అనాధాశ్రమం లోని సుమారు 150 మందికి విశేష అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుభాన్ యాదవ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ప్రతి ఒక్కరు తమ వేడుకల సందర్భంగా అన్నదాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపడితే అభాగ్యుల ఆకలి తీర్చిన వారమవుతామని తెలిపారు.






# వనపర్తి కోడిపందెల స్థావరాలపై పోలీసుల ఆకస్మిక దాడులు- పలువురి అరెస్ట్, నగదు సీజ్

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణలో సంక్రాంతి సందడి మొదలైంది. సంక్రాంతి పండుగ వేళ జిల్లాల్లో కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. వనపర్తి జిల్లాలోని వనపర్తి మండలం ఎద్దులగేరి గ్రామ శివారులోని ఎద్దుల భాష వ్యవసాయ పొలంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు కోడి పందాల స్థావరంపై సోమవారం వనపర్తి రూరల్ ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురు కోడి పందాలు ఆడుతున్నారని. వారి వద్దనుండి 4 కోళ్ళు,5 మొబైల్స్, రూ. 7350 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే 4 బైక్‌లు సీజ్ చేసి కేసు నమోదు చేయడమైందని వనపర్తి రూరల్ ఎస్సై జలంధ్ రెడ్డి తెలిపారు .

**పెద్దమందడి మండలంలో ఆకస్మిక దాడులు**

పెద్దమందడి మండలంలోని ముదిగట్ల గ్రామ శివారులో కోళ్ల పందాలు ఆట ఆడుతున్నట్టు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై సిబ్బంది తో కలిసి మద్దిగట్ల గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్న 13 మందిని,6 కోళ్లు, 5 బైకులు, 9 సెల్ ఫోన్లు, 20,600 రూపాయలును సీజ్ చేసి కేసు నమోదు చేశామని పెద్దమందడి ఎస్ ఐ తెలిపారు.

# గుర్తుతెలియని మృత దేహం లభ్యం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా దగ్గర్లో గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైనట్లు మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. గుర్తు తెలియని మగ శవం ఉందని స్థానికుల సమాచారం మేరకు మీర్పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెళ్లి చూడగా మృతుడికి సంబంధించిన ఎటువంటి వివరాలు లభించలేదని మృతదేహాన్ని ఉస్మానియా మార్చరీలో భద్రపరిచి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతుడికి సంబంధించిన ఏమైనా వివరాలు తెలిస్తే మీర్పేట్ పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.





# మాజీ ఎంపీ కి ఘనంగా నివాళులు

## వనపర్తి బీ ఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి పట్టణకేంద్రంలో మాజీ మంత్రి నివాసంలో మాజీ ఎంపీ జగన్నాథంకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి లోక్ సభ సభ్యులుగా దిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మాజీ ఎంపీ జగన్నాథం నాలుగు సార్లు ఎంపీగా విశేష సేవలు అందించారని నాయకులు జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, అన్నారు వారి సేవలు చిరస్మరణీయం అని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ , నాయకులు గులాం ఖాదర్, చిట్యాల రాము , జోహెబ్ హుసేన్ , మాజీ సర్పంచ్ గౌడ నాయక్ , స్టార్ రైమ్ , గంధం విజయ్ , నాగరాజ్ , విజయ మోహన్ బాబు నాయక్ శివ లక్ష్మణ్ వజ్రాల రమేష్ సత్తి కృష్ణయ్య అన్నారు.

# భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపిన

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. భోగి,సంక్రాంతి, కనుమ పంటల పండుగలు సమృద్ధి, ఆనందానికి ప్రతీక. అందరికీ సంతోషాన్ని, శ్రేయస్సును,మంచి ఆరోగ్యాన్ని తీసుకురావాలి. అన్నారు.మరియు అపారమైన ఉత్సాహంతో మరియు ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. సంక్రాంతి వేడుకలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యత మరియు సామరస్యాన్ని పెంపొందించే మన ప్రాచీన మహిమాన్వితమైన సంప్రదాయం సారాంశాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ శుభ సందర్భం ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వం, సౌభ్రాతృత్వం గొప్ప పండుగలు మన సాంస్కృతిక వారసత్వంలో గొప్ప ఆలోచనలతో మాకు స్ఫూర్తినిస్తుంది అని అన్నారు.

# ఆనాటి ఉద్యమకారులకు.. అరుదైన గౌరవం

- వంగల రాజమౌళికి ఘన సన్మానం
- పాల్గొన్న ప్రముఖులు, ఉద్యమకారులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిన సమయంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడటంలో కీలక పాత్ర పోషించిన ఆనాటి ఉద్యమకారులకు మహదేవ్పూర్ మండల కేంద్రంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూరారం గ్రామపంచాయతీ పరిధిలో మల్టీపర్పస్ వర్కర్ (కారోబార్..) గా విధులు నిర్వహిస్తున్న వంగల రాజమౌళి కి ఘన సన్మానం చేశారు. ఈ సమావేశమునకు జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆయుబుద్దిన్, సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడు మండలాల కన్వీనర్ కాటారం కరుణాకర్ రావు (టీచర్..), జిల్లా కమిటీ సభ్యులు సట్ల సత్యనారాయణ, మరియూ మండల కార్యదర్శి కలికోట దేవేందర్, వామన్ రావు పాల్గొనడం జరిగింది.

# బడంగ్పేట్ కార్పొరేషన్ నూతన అధ్యక్షులకు అభినందనల వెల్లువ

## పార్టీ అధ్యక్ష బాధ్యతలు సంతృప్తినిచ్చాయి : చెరుకుపల్లి వెంకటరెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ 1, బడంగ్పేట్ కార్పొరేషన్ 2 కమిటీలకు అధ్యక్షులుగా రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి లను అధ్యక్షులుగా నియమిస్తూ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జోరాల ప్రభాకర్, శివారెడ్డిలను నియామకాన్ని పురస్కరించుకొని నాదర్గుల్ పార్టీ కార్యాలయంలో ఇద్దరు అధ్యక్షులను, జిల్లా కౌన్సిల్ సభ్యులను పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలతో అభినందనలు తెలియజేశారు. కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలని అందుకు తగిన కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి గత ఐదు సంవత్సరాలుగా పార్టీ అప్పగించిన అధ్యక్ష బాధ్యతలను నిర్వర్తించడంలో ఎంతో సంతృప్తినిచ్చిందని, కార్పొరేషన్ ఎన్నికలలో 10 స్థానాలలో విజయం, అలాగే సహకార బ్యాంక్ ఎన్నికలలో బాలాపూర్, నాదర్గుల్ బ్యాంకులో ఎక్కువ డైరెక్టర్లు విజయం సాధించడం, పట్టబద్రుల శాసనమండలి ఎన్నికలలో కార్పొరేషన్ లో ఎక్కువ ఓట్లు రావడం, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయంలో కీలక భూమిక, అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీకి సమానంగా ఓట్ల శాతం, పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థికి తిరుగులేని మెజార్టీ సాధించడంలో కార్పొరేషన్ ప్రజలు ఓటర్లు పార్టీ కార్యకర్తలు నాయకులు పూర్తిగా సహకరించారని అన్నారు. ప్రజల కార్యకర్తల నాయకుల ఆకాంక్షల మేరకు ఇద్దరు అధ్యక్షులు నడుచుకుంటారని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగు రామిరెడ్డి, రామిడి శూర కర్ణ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, బంగారు ప్రభాకర్, గౌర శ్రీనివాస్, వేణు గౌడ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, పెత్తుల పుల్లారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట ప్రతాప్ రెడ్డి, చేకూరి రాము, శివరాం రెడ్డి, శ్రీధర్, రవితేజ మహిళా నాయకురాలు నివేదిత, మీనాక్షి, బాలమని, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫ్లెక్సీ ఫోటోల పై... అసంతృప్తి సెగలు...!

### కష్ట కాలంలో పార్టీని అధికారం తెచ్చి కూడా అసంతృప్తి చెందుతున్న నాయకులు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 13 న్యూస్ :** కమాన్ పూర్ మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు ఫ్లెక్సీ బోర్డులో ఏర్పాటుపై ఆయా పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. పార్టీ కోసం పని చేసిన నాయకులను విస్మరించి కొత్త నాయకులకు ప్రాధాన్యతనిస్తూ.. నిన్న మొన్న చేరిన వారు సైతం సీనియర్ నాయకులుగా చేలామణి అవుతుండ్రంపై ఆ పార్టీ శ్రేణులు గుసగుసలాడుతూ అసంతృప్తులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో డబ్బున్న వారికి దక్కిన ప్రాథమిక కష్టపడి పనిచేసే కార్యకర్తకు దక్కడం లేదని నిరాశకు అసలైన కార్యకర్తలు గురవుతున్నట్లు ప్రచారం సాగుతుంది. ఇందులో అంతర్వేమిటో... అసలు గుర్తు ఏమిటో.. లోపాలు కల్గిన ఆ పార్టీ శ్రేణులుకే తెలియాల్సి ఉంది. ఇటీవల ఓ గ్రామపంచాయతీ సంబంధించిన వార్డు మాజీ సభ్యుడు అందరి ఫోటోలు పెట్టారు కానీ.. నా ఫోటో మర్చిపోయారంటూ.. ఫ్లెక్సీ చూసి తన నిస్సహాయతను.. అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆ తదుపరి ఆ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా మిక్సీలో ఫోటోలపై పలువురు ఆసారం వ్యక్తం చేసినట్లు సమాచారం

# శంకర్ పల్లి పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### పి ఎ సి ఎస్ డైరెక్టర్ శంకర్పల్లి కాడి గారి రాజశేఖర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సంక్రాంతి సందర్భంగా కాడి గారి రాజశేఖర్ రెడ్డి పట్టణ ప్రజలకు సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి మీకు సుఖసంతోషాలను, భోగభాగ్యాలను కనుమ కమనీయమైన అనుభూతులను అందించాలని, స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా మెల్విన్ జోన్స్ పుట్టినరోజు వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ లైన్స్ క్లబ్ చైర్మన్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ సీనియర్ సిటిజన్ భవనంలో లైన్స్ క్లబ్ చైర్మన్ కొత్తపేట 320డి సమక్షంలో విజయ రంగా ఆధ్వర్యంలో ప్రపంచ లైన్స్ క్లబ్ చైర్మన్ ఫౌండర్ మెల్విన్ పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మిల్బిన్ జోన్స్ పుట్టినరోజు కానుకగా సీనియర్ సిటిజెన్లకు బిపి, షుగర్లు ఉండడం వలన హాస్పిటల్ కు కారణంగా వెళ్లకుండా ఇబ్బంది పడుతున్న సీనియర్ సిటిజన్స్ కి ఎలక్ట్రానిక్ బిపి మానిటర్ విన్యు మిషన్ అందించామని వారు తెలిపారు. తద్వారా బీపీ షుగర్ ఇంటి వద్దనే చెకప్ చేసుకోవడానికి ఈ మిషను ఉపయోగపడుతుందని తెలిపారు. జై గణేష్ భక్తి సమితి అనే క్యాలెండర్ ముఖ్య ఉద్దేశం ప్లాస్టిక్ నివారిద్దాం మట్టి వినాయకుని పూజిద్దాం సీనియర్ సిటిజన్ సమక్షంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జై గణేష్ భక్తి సమితి సలహాదారు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఫౌండర్ చైర్మన్ జైన్ చారి సీనియర్ సిటిజన్స్ పెద్దలు రేపల్లె కనకయ్య, మల్లారెడ్డి, రంగారెడ్డి, ఎక్క రమేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# ఖానాపూర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటి ఎన్నిక

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. మండల ఇన్చార్జ్, జిల్లా కార్యదర్శి పోట్లగారి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటిని నియమించారు. అధ్యక్షులుగా పెద్దపులి శంకర్మాదిగ, అధికార ప్రతినిధిగా ఎర్రోళ్ల ప్రకాష్మాదిగ, ఉపాధ్యక్షులుగా దప్పు రవీందర్మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రామేశ్వరం పోచయ్య అలియాస్ రాజేష్ మాదిగ, కార్యదర్శిగా గడ్డం రాజుమాదిగ, కోశాధికారిగా లింగంపల్లి ఆనంద్మాదిగ, ప్రచార కార్యదర్శిగా కొండకళ్ల కృష్ణ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా చిట్కరి యాదయ్య, రామేశ్వరం నర్సింగ్రావు, దప్పు కృష్ణ మాదిగ, హిమాయత్నగర్ సుమన్మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సింహ్మా మాదిగ, కాంగ్రెస్ పార్టీ రంగారెడి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ ఆలియాస్ కిషన్ మాదిగలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నూతన కమిటి సభ్యులంతా కలిసి కట్టుగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి గోపాల్ మాదిగ, హిమాయత్నగర్ భిక్షపతి మాదిగ, దప్పు రాకేష్ మాదిగ, రామేశ్వరం శ్రీనివాస్, రామేశ్వరం దేవదాసు మాదిగ, లింగంపల్లి దేవదాసు మాదిగ, మాజీ ప్రెసిడెంట్ రామేశ్వరం శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# భాగ్య కళా సహకార సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భాగ్య కళానగర్ 33వ డివిజన్ కాలనీవాసుల భాగ్య కళా సహకార సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంతో ఉరకలేస్తూ రంగవల్లిలు వేశారు. మొదటి బహుమతి మనిషా, రెండో బహుమతి తిబుశ్రీ, మూడో బహుమతి శారద అందుకున్నారు. భారతీయ సంస్కృతికి ప్రతిక ముగ్గులని, భోగి సంక్రాంతి మకర గురించి కాలనీవాసులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగ్యకళ సహకార సంఘం సభ్యులు బత్తిని గణేష్, వెంకటరమణ, రామకృష్ణ, యాదగిరి, బొల్లెపోగు కుమార్, భాస్కర్, పాండు, కంబాళ పల్లి గణేష్, యశ్వంత్, మోహన్ నాయక్, రాజు, కాలనీ పెద్దలు యాదయ్య, జంగయ్య, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్రెడ్డినగర్లో ఘనంగా భోగి పండుగ



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ బాబుల్రెడ్డినగర్లో భోగి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్పల్లి డివిజన్ బాబుల్రెడ్డినగర్లోని శ్రీ మేధ హై స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడవాలని సూచించారని తెలిపారు. అదే విధంగా యువత చిన్నతనం నుంచే ఆదర్శంగా తీసుకోని ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, జగన్, శ్రీనివాస్రెడ్డి, కాళిదాస్, కిషోర్కుమార్, సురేష్, సోమ సందీప్, రవిముదిరాజ్, ఓరగంటి మల్లేష్, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ల పరికరాలు దొంగిలించిన నిందితుడు అరెస్టు

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు హిస్టరీషీటర్ ధీరావత్ నవీన్ అనుమానాస్పదంగా కనిపించాడు. ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్పై వెళ్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన అతనిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ సీఐ కె. వీరబాబు తెలిపారు.విచారణలో, నవీన్ గత సంవత్సరం జూన్ నెలలో శ్రీనివాస్నగర్ గ్రామంలోని ఎయిర్టెల్ సెల్ టవర్ నుంచి బ్యాటరీ, జూలై నెలలో నందిపాడు గ్రామంలోని టవర్ నుంచి రేడియో రిమోట్ యూనిట్ (ఆర్ఆర్యు) పరికరాలు దొంగిలించినట్లు వెల్లడించారు. దొంగిలించిన సుమారు రూ. 2.5 లక్షల విలువైన సామాగ్రి హైదరాబాద్లో అమ్మేందుకు వెళ్లిన సమయంలో అతడిని పట్టుకున్నామని వివరించారు.పోలీసులు నవీన్ వద్ద నుంచి ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్, కట్టింగ్ ప్లేయర్, సానా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై రూరల్ పోలీసు స్టేషన్లో ఇప్పటికే ఐదు కేసులు, ఇతర స్టేషన్లలో 11 కేసులు నమోదయ్యాయని, రూరల్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కూడా తెరిచారని సీఐ తెలిపారు.నిందితుడు నవీన్ను స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా, జ్యుడీషియల్ కస్టడీకి తరలించామని ఆయన తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ -1 పి. లోకేష్, ఎస్ఐ -2 చల్లా వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ రాములునాయక్, కానిస్టేబుల్స్ సైదానాయక్, శంకర్, నాగరాజు, హెూంగార్డు అనిల్ పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 14-1-2025


# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు




**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. భోగి పండుగ ప్రజల జీవితంలో బాధలు దహనమై ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటయ్యముదిరాజ్, మహేష్‌ముదిరాజ్, రమేష్‌ముదిఆరజ్, రాయుడు, అశోక్‌ముదిరాజ్, నరేష్‌ముదిరాజ్, శ్రీనుముదిరాజ్, పద్మ, రాజేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి




## వీఆర్4యూ ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు

## బాల్ బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిన మణికొండ టీమ్

**గండి పేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వీఆర్4యూ ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్‌లో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. న్యాయ నిర్ణేతలుగా తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి రమణ, వీరభద్రరావు, కర్నాటి వెంకటేష్, దోర్నాల వినయ్‌కుమార్, భీమగాని సుభాష్, కొంగరి మల్లికార్జున్, ఇడం విజయ్‌కుమార్, నెలాంటి రాజులు వ్యవహరించారు. మొదటి స్థానంలో కరీంనగర్ బాల్ బ్యాడ్మింటన్ కైవసం చేసుకోని 10116 ఫ్రైజ్ మనీ పొందారు. మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ద్వితీయ స్థానంలో నిలిచి 5116 ప్రైజ్ మనీ పొందారు. మూడవ స్థానంలో బీహెచ్ఈఎల్ బాల్ బ్యాడ్మింటన్ కైవసం చేసుకోని 3116 ప్రైజ్ మనీ పొందారు. మొత్తం టోర్నమెంట్‌లో అత్యుత్తమ క్రీడాకారినిగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ నుంచి గోపి సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందించారు. కెప్టెన్ శ్రీనివాసరావు, జట్టు సభ్యులు రమేష్, గోపి, ప్రశాంత్, నవీన్, హసీం, సీతారామరాజు, హరినాథ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, శశిధర్‌లను ప్రోత్సహించేందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకోని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మ వారిని సోమవారం దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వాచనాలు అందించారు. ఈ పూజల్లో నాయకులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, అమరేందర్ నేత, రవి, కరుణాకర్ పాల్గొన్నారు.





## గ్రేటర్ హైదరాబాద్ మహిళా జాంధ్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాల రంగోలి ముగ్గుల పోటీలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మహిళా జాంధ్ర సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల రంగోలి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. పద్మశాలిపురంలోని శ్రీ భవానీ మాత దేవాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పోటీల్లో పాల్గొని ఉత్తమ ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌దాస్‌గౌడ్, ప్రేమ్‌గౌడ్, తెల్లాపూర్ కార్పొరేటర్ పావని, కాశి గారి యాదగిరి నేత,మస్నా వెంకటేష్ నేత, గంజి వెంకటేష్ నేత, కౌన్సిలర్ లక్ష్మినారాయణ నేత, ఆర్గనైజర్లు పోట్ల రామస్వామి, బుగిడి అనూప్, కమర్తి ఎల్లప్ప, విభూతి శ్రీనివాస్, గడిగె మంజుల, విభూతి రేవతి, కమర్తి భారతి, లక్ష్మి, స్వప్న, బాలకృష్ణ, కిషోర్, లింగప్ప, శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## నార్సింగి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధుల సంక్రాంతి సంబరాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** సంక్రాంతి సంబరాలను పోరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో నార్సింగి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. నూజువీడు డుడు బసవన్నతో భోగి పండుగ జరుపుకున్నారు. శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు పంబాల రాజు, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్నమణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్




**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** సంక్రాంతి సంబరాలు మన సంస్కృతి, సంప్రదాయాలను వ్యక్తీకరిస్తాయని మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ 11 వ వార్డు నెమలినగర్ లో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం, ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మీనా ముత్యాలు, జ్యోతి మల్లేష్, శ్వేతా కిరణ్ కుమార్, లావణ్య నరేష్, ఇతర నాయకులు కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చిలుకూరి బీరప్ప నియామకం



**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చిలుకూరి బీరప్ప నియమితులైయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఎలక్షన్ ఆఫీసర్ ఎండల లక్ష్మినానరాయణ చేతుల మీదుగా ఆయన నియామకపత్రాన్ని అందుకున్నారు. మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులుగా ఉన్న చిలుకూరి బీరప్పను డిస్ట్రిక్ట్ కౌన్సిల్ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి తనవంతు కష్టపడి పని చేస్తానన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా చూస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# రెండు రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై స్కూటీని గుర్తించిన బంధువులు**

**అతని ఆచూకీ కొరకు వెతుకుతున్న బంధువులు, పోలీసులు**

**మిస్సింగ్ కేస్ నమోదు చేసిన ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** రెండు రోజుల క్రితం ఇంటి నుండి స్కూటీ పై బయటికి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని ఆచూకీ కొరకు వెతుకుతున్న క్రమంలో అతని స్కూటీనీ మాత్రమే వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ కట్టపై గుర్తించిన ఘటన వేములపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.. ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారంగా.. నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణానికి చెందిన కురెల్లి విజయ(45)తండ్రి మట్టయ్య అను వ్యక్తి రెండు రోజుల క్రితం కుటుంబంలో ఏవో గొడవల నేపథ్యంలో మనస్థాపం చెంది ఇంటి నుండి స్కూటీ మీద బయటకు వెళ్ళినాడు. అయితే రెండు రోజుల వరకు కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు అతని ఫోనుకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తుండడంతో విజయ్ ఆచూకీ కొరకు అతని బంధువులు వెతుకుతున్న క్రమంలో సోమవారం నల్గొండ జిల్లా, వేములపల్లి మండల కేంద్రంలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై అతని స్కూటీ ఒక్కటే ఉండడంతో విజయ్ కొరకు చుట్టుపక్కల ప్రదేశాలలో వెతికిన కూడా అతని ఆచూకీ లభించకపోవడంతో విజయ్ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడేమో అనే అనుమానంతో విజయ్ భార్య పిర్యాదు మేరకు వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టుతున్నట్లు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం

- **మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలన చేతగాక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. ఇలాంటి అరెస్టులతో బీఆర్ ఎస్ పార్టీని అడ్డుకోవడం ఎవరి తరం కాదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పాలనను ఎండగడతామని హెచ్చరించారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**ఐదుగురి పై కేసు నమోదు**

**నాలుగు ద్విచక్ర వాహనాలు, 1500 రూపాయల నగదు, 5 సెల్ ఫోన్ లు,104 పేకాలు స్వాధీనం**

**మండల ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు**

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి: పేకాట స్థావరం పై పోలీసుల దాడి, ఐదుగురి పై కేస్ నమోదు చేసిన సంఘటన వేములపల్లి మండలము రావులపెంట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపిన విరాల ప్రకారం... నల్గొండ జిల్లా, వేములపల్లి మండల పరిధిలోని రావులపెంట గ్రామంలో ఉన్న పశు వైద్యశాల వద్ద ఐదుగురు ట్రాక్టర్ డ్రైవర్ లు రహస్యంగా అందర్ బహార్ పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు తన పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి చేయగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారి వద్ద నుండి నాలుగు ద్విచక్ర వాహనాలు, 1500 రూపాయల నగదు, 5 సెల్ ఫోన్లు,104 పేకాలు స్వాధీనం చేసుకొని వారి పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు...



## ప్రజలకు కోసమే నా ప్రయాణం..

# ప్రజాసేవే నా మార్గం

**ఏ ఇంటికి ఆపద వచ్చిన నేనున్నా అంటూ భరోసా..**

**కష్టం వచ్చినా కుటుంబానికి కన్న కొడుకుల ధైర్యం.**

**ప్రజలే ఆయనకు ధైర్యం ఆయన లక్ష్యం ఆయన మార్గం ఏంటి..?**

**ప్రజల మనిషి ఉప్పల లింగస్వామి పై క్రైమ్ మిర్రర్ లో ప్రత్యేక కథనం**

**సంస్థాన్ నారాయణపూర్, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** ప్రజలే అతనికి ధైర్యం ప్రజల కోసమే ఆయన ప్రయాణం సేవే మార్గం ఆయన లక్ష్యం ప్రజల కొరకు ఏ పని చేయడానికి అయినా సిద్ధం..ఏ ఇంటికి ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసాగా ఐదు సహాయాలు చేస్తూ కన్న కొడుకుల ప్రతి ఇంటికి కన్న బిడ్డ లాగా కుటుంబాలను ఆదుకోవాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్న వ్యక్తి అతనే యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఆయన చేసే సేవలు చూస్తుంటే కళ్ళకు నీరొచ్చినట్లుగా కనిపిస్తుంది, మండల కేంద్రంలో ఏ వ్యక్తి చనిపోయిన పార్టీలకు అతీతంగా ఆ కుటుంబానికి 5000, ఆర్థిక సాయాలు చేస్తూ ప్రతి పేద కుటుంబంలో సమస్యలు నిరుపేద కుటుంబాలకు బాధ్యతగా వారి కష్టాలను తన కష్టాలుగా నెరవేరుస్తున్నాడు. హాస్పిటల్ ఉన్న పేదవారికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తో మాట్లాడి ఎల్ఓసి ఇప్పిస్తూ వస్తున్నాడు. నిరుపేద కుటుంబాలకు చెందిన వివాహాలకు, తనకు తోచిన సహాయం చేస్తూ వస్తున్నాడు. పేదింటి నుండి కష్టాలు ఆ పేదరికం ఎలా ఉంటుందో తెలుసుకున్న వ్యక్తి లింగస్వామి, తన తాత ముత్తాతలు,తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులతో ఆర్థిక సాయలు చేయడం తన పని కాదు,కష్టం ఎలా ఉంటుందో తెలిసిన వ్యక్తి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి తాను సంపాదించిన సంపాదనతో కొద్దిగా పేదలకు సహాయం చేస్తు వస్తున్నాడు,తన తల్లి తండ్రి ఉప్పల పెద్దులు లలిత దంపతుల పెద్ద కుమారుడు లింగస్వామి అతని విద్యాబ్యాసం పదో తరగతి వరకు నారాయణపుర్ గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్ లో చదివి ఇంటర్ హైదరాబాద్ నందు వనస్థలిపురం కె.వి.ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేసి అదే సమయంలో చదువుకుంటూ రీల్ బిస్కెట్ కంపెనీలో నైట్ డ్యూటీ ఒక్క రోజుకు 47 రూపాయల తో తన సంపాదన ప్రారంభించాడు,ఆ కంపెనీలో పని చేస్తూ బట్టల గార్మెంట్ ఐరన్ మేకర్ గా లో పనిచేస్తూ జీవనాన్ని జీవితాన్ని ప్రారంభించాడు,అక్కడ పనిచేస్తున్న సమయంలో బట్టల షాప్ లో సేల్స్ మాన్ గా చేరి,అలా చేస్తూనే రియల్ ఎస్టేట్ రంగంలో దిగి పనిచేస్తూ వచ్చాడు,చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ అంటే చాలా ఇష్టంతో 2008 రాజగోపాల్ రెడ్డి సార్ తో ఉన్న అనుబంధం ఉన్న సమయంలో పార్టీలో చురుకుగా పనిచేసేవాడు, 2019 స్థానిక సంస్థ ఎలక్షన్లో రాజగోపాల్ రెడ్డి సార్ నీకు నేనున్న ఉన్నాను సర్పంచిగా బరిలోకి దించాడు. సంస్థాన్ నారాయణపురం లో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి ఓడిన వ్యక్తి ఉప్పల లింగస్వామి అనే ముద్రతో గత ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని చమటలు పట్టేలా చేసిన వ్యక్తి ఎందుకు తగ్గాలని దైర్యంగా ఉన్నాడు, అధికార దృక్పథంతో అర్ధరాత్రి





వరకు కౌంటింగ్ చేసి అధికార అండదండలతో సర్పంచ్ పీఠాన్ని చేజర్చారు. గత ప్రభుత్వం అలా చేసిన భయపడకుండా మళ్లీ ప్రజల్లో చురుకుగా తిరుగుతూ ఎవ్వరికి ఆపద వచ్చిన అండగా ఉంటూ నారాయణపూర్ లో ఏ వ్యక్తి చనిపోయిన పార్టీలు చూడకుండా ఆర్థిక సహాయం చేసుకుంటూ వస్తున్నాడు. ప్రస్తుత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నమ్మిన బంటుగా పనిచేస్తూ ఉన్నాడు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నుండి మరింత ప్రజలకు చేరువగా పనిచేస్తూ కొనసాగుతున్నాడు, మునుగోడు ఎమ్మెల్యే నమ్మిన బంటుగా ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ ఆయన మార్గంలోనే ఈయన మార్గం కొనసాగిస్తూ ఉన్నాడు. కాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో గ్రామానికి సేవ చేసే నాయకుడిగా ఉండి పదవుల్లో గెలుపు కోసం ప్రజల ఆశీర్వాదం ఉండలంటున్నారు ఇలాంటి నాయకులు ప్రజల్లో ఉండాలని జనం మాటలు వినిపిస్తున్నాయి, త్వరలో వచ్చే ఎన్నికలలో అతని లక్ష్యం అతని మార్గం తెరపైన చూడాలని కోరుతున్నారు. సంస్థాన్ నారాయణపూర్ ని రాజగోపాల్ రెడ్డి సహకారంతో మరింత డెవలప్ చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ దారుణం

**- మైలార్ దేవ్ పల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత**

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడం దారుణమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత అన్నారు. అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా పాలన సాగిస్తున్నారని వివరించారు. ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రభుత్వం పనిగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అరెస్టులతో బీఆర్ఎస్ పార్టీని ఆపలేరని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్**



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫార్మసిటిలో ప్లాట్లు అమ్ముకోవద్దు : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**అమెజాన్ సాయంతో మీరా?న్పేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం**

**అమెజాన్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపిన మీరా?న్పేట్ గ్రామస్తులు**

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం మీరా?న్పేట్ గ్రామంలో అమెజాన్ సమస్త వారి సహాయంతో నిర్మించిన డ్వాక్రా భవన్, గ్రంథాలయం, అంగన్వాడి స్కూల్, మంచినీటి ప్లాంట్, ఓపెన్ జిమ్, మరియు పార్క్ వంటివి సోమవారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో అమెజాన్ సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వారికి ధన్యవాదాలు తెలిపారు. మీరా?న్పేట్ ప్రజలకు విజ్ఞప్తి దయచేసి ఎవరు కూడా ఫార్మాసిటీలో ప్లాట్లు అమ్ముకోవద్దని రాబోయే భవిష్యత్తు ఉంటుందని మరిన్ని కంపెనీలు రాబోతున్నాయి కాబట్టి దయచేసి ఎవరూ కూడా ప్లాట్లు అమ్ముకోవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ సంస్థ ప్రతినిధులు,మరియు కందుకూరు మండలం నాయకులు మీరా?న్పేట్ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.